సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేది: 24/09/2019**

**పంజాబ్ అండ్ మహారాష్ట్ర కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్ర –బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు),సెక్షన్ 35 A క్రింద నిర్దేశాల జారీ**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (వారి ఆదేశాలు తేదీ సెప్టెంబర్ 23, 2019 ద్వారా), **పంజాబ్ అండ్ మహారాష్ట్ర కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్ర**ను నిర్దేశాల పరిధిలోకి తెచ్చినది. ఈ నిర్దేశాలను అనుసరించి, ప్రతి సేవింగ్స్ బ్యాంక్ / కరెంట్ అకౌంట్ / ఏ ఇతర డిపాజిట్ ఖాతాలో (ఏ పేరుతో పిలవబడినా), గల మొత్తం నిల్వ నుండి రూ. 1,000 (కేవలం ఒక వెయ్యి రూపాయిలు) మించకుండా, రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు లోబడి, విత్‌డ్రా చేయుటకు అనుమతించబడుతుంది. ఇంతేగాక, **పంజాబ్ అండ్ మహారాష్ట్ర కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., ముంబై, మహారాష్ట్ర,** రిజర్వ్ బ్యాంక్ లిఖితపూర్వక అనుమతి లేనిదే, సెప్టెంబర్ 23, 2019 తేదీన జారీచేసిన ఆదేశాలను అతిక్రమించి, అప్పులు, ఋణాలు జారీ చేయుట/నవీకరించుట; పెట్టుబడులు పెట్టుట; అప్పులు, క్రొత్త డిపాజిట్లు స్వీకరించుటతో కలిపి, ఎటువంటి భారము అంగీకరించుట; వారు చేసిన ఋణాలు తిరిగి చెల్లించుటకుగాని లేక మరొక కారణంగాగాని ఎటువంటి చెల్లింపులు చేయుట లేక చెల్లించుటకు అంగీకరించుట; రాజీ లేక ఇతర ఒప్పందాలు కుదుర్చుకొనుట; వారి ఆస్తులను అమ్ముట, బదిలీ చేయుట లేక ఇతర మార్గాలలో ఇచ్చివేయుట, చేయరాదు. ఈ నిర్దేశాలు, సెప్టెంబర్ 23, 2019 బ్యాంక్ పనివేళల ముగింపు సమయంనుండి, ఆరు నెలల కాలం అమలులో ఉంటాయి.

పై నిర్దేశాలు జారీ చేసినంత మాత్రాన, బ్యాంకు లైసెన్స్ రద్దు చేసినట్లు భావించరాదు. తదుపరి సూచన / ఆదేశాలు జారీచేసేవరకు బ్యాంక్, కొన్ని నిబంధనలతో బ్యాంకింగ్

కార్యకలాపాలు కొనసాగిస్తుంది. పరిస్థితులను సమీక్షించి, రిజర్వ్ బ్యాంక్ ఈనిర్దేశాలలో మార్పులు చేయవచ్చు.

బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949, సెక్షన్ 35A (సెక్షన్ 56 తో కలిపి), సబ్-సెక్షన్ (1) క్రింద తమకు దఖలు పరచిన అధికారాలతో, రిజర్వ్ బ్యాంక్, ఈఆదేశాలను జారీ చేసింది. సెప్టెంబర్ 23, 2019 తేదీన జారీచేసిన ఆదేశాల ప్రతి, ప్రజల సమాచారం కోసం, **పంజాబ్ అండ్ మహారాష్ట్ర కో-ఆపరేటివ్ బ్యాంక్** ప్రాంగణంలో, ప్రదర్శింపబడినది.

**యోగేశ్ దయాల్**

చీఫ్ జనరల్ మానేజర్

**పత్రికా ప్రకటన: 2019-2020/766**